www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 18 అక్టోబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



జగనన్న ఇళ్ల నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని 54వ డివిజన్ భగత్‌సింగ్ కాలనీలో 2వ నెంబరు జగనన్న లేఅవుట్‌లో నిర్మిస్తున్న ఇళ్ళ నిర్మాణాలను నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్‌కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడు తూ నగర నియోజకవర్గానికి సంబంధించి నిర్మిస్తున్న పది వేల ఇళ్ళ పనులు త్వరితగతిన పూర్తి చేసి డిసెంబర్ 21వ తేదీన ప్రజలకు అందించాలన్న ఆలోచనతో ముం దుకెళు తున్నామని తెలిపారు. కార్పొరేటర్లు షేక్ సఫియా బేగం, దేవరకొండ సుజాత, ఓబిలి రవిచంద్ర, పొట్లూరి రామకష్ణ ఆచారి, నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు షేక్ జమీర్ ఉన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ

19న 'ప్రజా బ్యాలెట్'

వామపక్ష నాయకుల వెల్లడి

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ ఛార్జీల పెంపుదలను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీలు సంయుక్తంగా ఈ నెల 19న ప్రజా బ్యాలెట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా సిపిఎం కార్యాదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. మంగళవారం బాలాజీనగర్ సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల ప్రతినిధులు విలేకర్ల సమవేశం నిర్వహించారు. ఈసందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు తీసుకురావడం, వాటిని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంఅమలు చేస్తుందన్నారు.విద్యుత్‌ఛార్జీలు పెంచడం వల్ల పెట్రోల్ , డీజల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడం, రవాణా ఛార్జీలు పెరగటం వల్ల నిత్యావసర వస్తువుల ధరలకు అదుపులేకుండా పోయిందన్నారు. ప్రజలందరూ ఈ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్నారన్నారు. వామపక్ష పార్టీలు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్, ప్రధాన ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో ప్రజా బ్యాలెట్ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ప్రజలందరూ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడమే ధ్యేయంగా ఎట్టుకొని పాలన సాగిస్తుందన్నారు. విమర్శించారు. సిపిఐఎంఎల్ లక్ష్మీరెడ్డి, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాంబాబులు పాల్గొని ప్రసంగించారు. సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల క్రిష్ణయ్య, సిపిఐ నాయకులు రామ రాజు, సిఐటియు నాయకులు కె.అజయ్‌కుమార్, సిపిఐ రైతు సంఘం నాయకులు ఎస్‌కె షానవాజ్, సిరాజ్, సిఐటియు నాయకులు కత్తి శ్రీనివాసులు, కిన్నెర కుమార్ ఉన్నారు.

మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

మాట్లాడుతున్న ఎంపి ఆదాల

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గంలోని 24వ డివిజన్ కనపర్తిపాడు గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో పలు అభివద్ధి నిర్మాణ పనులకు ఎంపి ప్రభాకర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. మంగళవారం ఇందిరమ్మ కాలనీలో తారు రోడ్డు నిర్మాణ పనులప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గడచిన 6 నెలల కాలంలో 24వ డివిజన్ అభివద్ధి కోసం రూ. 5 కోట్లు మంజూరు చేయడం అనేది సామాన్యమైన విషయం కాదన్నారు. ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులను దష్టిలో ఉంచుకొని, ఇక్కడ ఎక్కువ మంది పేద ప్రజలు నివసిస్తున్న ప్రాంతం కాబట్టి అందుకు తగ్గట్టుగానే అభివద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుం దన్నారు. ఇందులో భాగంగా కనపర్తిపాడు గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో రూ. 47 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం కు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. నగర మేయరు పొట్లూరి స్రవంతి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, సీనియర్ నాయకులు డివిజన్ ఇంచార్జి ఉడతా మురళీ యాదవ్, సిహెచ్ హరిబాబు యాదవ్ ప్రసంగించారు. విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 24వ డివిజన్ ముఖ్య నాయకులు సునీల్ యాదవ్, ఇసనాక సురేందర్ రెడ్డి, వెందోటి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి అశోక్ రెడ్డి ఉన్నారు.

దసరా సెలవుల్లో
తరగతులు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఈ నెల 19వ తేది నుంచి 25 తేది వరకు జూనియర్ కళాశాలలకు దసరా సెలవులుగా రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ప్రకటించిందని, అందుకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే ప్రభుత్వ విద్యాశాఖ నియమనిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఎ.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి యుటిఎఫ్ నిరవధిక దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎస్, జిపిఎస్ విధానాలు రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి యుటిఎఫ్ నిరవధిక దీక్షలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు తెలిపారు. మంగళవారం నగరంలోని యూటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆఫీసు బేరర్ల సమావేశం నిర్వహించారు. ముందుగా స్వర్ణోత్సవ జ్ఞాపికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఎన్నికల సమయంలో చేసి హామీని అనుసరించి ఒపిఎస్ అమలు చేయాల న్నారు. పలు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేస్తున్నాయన్నారు. మన రాష్ట్రంలో జిపిఎస్ పేరుతో నూతన విధానం అమలు చేస్తామని ప్రకటించడం అన్యాయమన్నారు. సిపిఎస్‌కు, జిపిఎస్‌కు పెద్ద తేడా ఏమీ లేదన్నారు. నేటి నుంచి యూటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కేంద్రంలో నిరవదిక దీక్షలు ప్రారంభిస్తున్నామని, ఈ క్రమంలో 19వ తేదిన జిల్లా కేంద్రాలల్లో, 20వ తేది నుంచి 23 వరకు ప్రాంతీయ కేంద్రాల్లో నిరవధిక దీక్షలు నిర్వహించే విధంగా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.చలపతి శర్మ మాట్లాడుతూ 19వ తేదీన యూటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిరవధిక దీక్షలు చేయనున్నట్లు ప్రకటించారు. 20వ తేదీన కందుకూరు, కావలి, కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, పొదలకూరు, వింజమూరు, ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతీయ కేంద్రాల్లో ఈ నిరవధిక దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా గౌరవాధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు ఎం.సి అచ్చయ్య, జిల్లా కార్యదర్శులు కె.నాగిరెడ్డి, బి.శివప్రసాద్‌రావు, కె.శ్రావణకుమార్, ఎస్‌కె ఖాజావల్లి, ఎన్. సురేంద్రబాబు, ఎం.రవిబాబు, ఈ .బాలరాగయ్య, హెచ్.మోహన్‌ప్రసాద్, జి.దయాకర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఈ.వి.నారాయణ, రాష్ట్ర కౌన్సిలర్లు , ఆడిట్ కమిటీ సభ్యులు, కుటుంబ సంక్షేమ సంఘం బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ జ్ఞాపికను ఆవిష్కరిస్తున్న నాయకులు

వైసిపి ప్రభుత్వంపై ప్రజాగ్రహం : టిడిపి

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని 2024లో జగన్ ప్రభుత్వానికి ప్రజలు గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీకి స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు నగరంలోని గోమతి క్యాంపు కార్యాలయంలో 14, 42,51,52 డివిజన్ల పార్టీ నేతలతో మంగళవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలందరూ ప్రజల్లోకి వెళ్లి వైసిపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేయాలన్నారు. తప్పుడు కేసులతో తెలుగు తమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారని త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పొంగూరు నారాయణ

పొగాకు పంటలో యాజమాన్య పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు వేలం నిర్వహణ అధికారి చైన్ రామ్ మీనా చెరువుకొమ్ము పాలెం పొగాకు రైతులకు పొగాకు నారుమళ్లు , పొగకు ఉత్పత్తిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు పై శిక్షణ సదస్సు నిర్వహించారు. తిమ్మపాలెం గ్రామం లో పొగాకు పంట నియంత్రణ, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. వేలం నిర్వహణ అధికారి చైన్ రామ్ మీనా మాట్లాడుతూ నాన్యమైన న్నారును తగిన సమయం లో నాటలన్నారు .సమగ్ర సస్య రక్షణ చర్యలు ,ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటిస్తూ మంచి దిగుబడుతో పాటు నాణ్యమైన పొగాకును ఉత్పతి చేయవచ్చు అని తెలిపారు సిటిఅర్ఐ హెడ్ ఎం అనురాధ మాట్లాడుతూ పొగాకు నారుమళ్లు లో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు. సిటిఅర్ఐ సైంటిస్ట్ కే గంగాధర్ గారు, ఫీల్డ్ ఆఫీసర్ జి ఉపేంద్ర , చెరువుకొమ్ము పాలెం, తిమ్మపాలెం గ్రామ పొగాకు రైతులు ఉన్నారు.

నోబెల్ పురస్కారాలపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం 2023 సంవత్సరానికి గాను నోబుల్ బహుమతులు పొందిన శాస్త్రవేత్తలు, వారు చేసిన పరిశోధనల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి గురించి వక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి, రసాయన శాస్త్రంలో పరిశోధన గురించి బి. కమల బాబు, భౌతిక శాస్త్రం గురించి డాక్టర్ ఎన్వి. శ్రీహరి, సాహిత్య రంగంలో నోబుల్ బహుమతి గురించి డాక్టర్ పి. రాజగోపాల్, శాంతి బహుమతి గురించి కె. నరేష్ రాజా, ఆర్థిక శాస్త్రంలో బహుమతి గురించి డాక్టర్ సిహెచ్ .శంకర్రావు విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ముగింపు ఉపన్యాసం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ కళాశాల అధ్యాపకుల యొక్క పరిశోధన స్వభావాన్ని, విద్యార్థులకు నూతన విషయాలు బోధించాలని తపనను కొనియాడారు. ఈ కార్యరకమం కళాశాల ఐక్యుఏసి, ఎన్.ఎస్.ఎస్, లైబ్రరీ మరియు ఇంటర్ ఫ్యాకల్టీ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు.

సదస్సుకు హాజరైన అధ్యాపకులు

కొల్లు రవీంద్ర గృహ నిర్బంధం సిగ్గుచేటు : టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు :చంద్రబాబుకు మద్దతుగా టిడిపి పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర సైకిల్ ర్యాలీకి పిలుపునిస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమిటని పోలీసు అధికారులపై నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మండిపడ్డారు. మంగళవారం మోషే విలేకర్లతో మాట్లాడారు. దళిత యువకుడు సుబ్రమణ్యంను హత్యచేసి డోర్ డెలివరీ చేసిన వైసిపి ఎంఎల్‌సి అనంతబాబును మీటింగుకు పోలీసు అధికారులు ఎలా అనుమతి ఇస్తారని మోషే ప్రశ్నించారు. కొంతమంది పోలీసు అధికారులు వైసిపి నాయకుల్లాగా ప్రవర్తిస్తున్నారని ఆ విధానం మంచిదికాదన్నారు.వైసిపి శాశ్వతంగా అధికారంలో ఉండదని , టిడిపి అధికారంలోకి వస్తుందనే విషయాన్ని వారు గుర్తించాలన్నారు..

'టిఆర్ఆర్'లో బతుకమ్మ వేడుకలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ వేడుకలు మంగళవారం నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, అధ్యా పకులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ తెలిపారు. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ షహనాజ్ బేగం, డాక్టర్ కే .సుజాత, మైత్రి, డాక్టర్ కే పద్మావతి, డాక్టర్ అనూష, డి. ఇంద్రజ ఉన్నారు.

మంచినీటి సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : నగరపాలక సంస్థ పరిధిలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ప్రధాన మంచినీటి సరఫరా పైప్ లైన్ మరమ్మతులు కారణంగా బుధవారం ట్యాంక్ పరిధిలో రిజర్వాయర్లకు మంచి నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని కార్పొరేషన్ ఇఇ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ట్యాంక్ పరిధిలో చంద్రబాబు నగర్, బుజబుజ నెల్లూరు, కొత్తూరు, శ్రీలంక కాలనీ రిజర్వాయర్లు వస్తాయన్నారు. కాలనీ ప్రజలు ముందస్తు జాగ్రత్తలు ఊహించి మంచినీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. గురువారం మంచినీటి సరఫరా యధావిధిగా జరుగుతుందని కాలనీ ప్రజలు గమనించాలన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

నెల్లూరు :రోడ్డు ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే చికిత్స పొందాలని ట్రాఫిక్ డిఎస్‌పి ఎండి అబ్దుల్ సుభాన్ పేర్కొన్నారు. ప్రపంచ ట్రామా డే ని పురస్కరించుకొని మంగళవారం మెడికవర్ వైద్యులు అవ గాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సదస్సుకు అబ్దుల్ సుభాన్ హాజర య్యారు. ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్న సమ యంలో గాయపడిన వారి ప్రాణాలను రక్షించడం, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణనష్టాన్ని ఏ విధంగా నివారించాలన్నదే ప్రపంచ ట్రామా డే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆర్థోపెడిక్ డాక్టర్ కుమార్ బాబు, న్యూరో సర్జన్ డాక్టర్ దినేష్ గంగపట్నం, న్యూరో సర్జన్ ధీరజ్,ఆర్థోపెడిక్ డాక్టర్ భాను ప్రకాష్, మెడి కవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ ధీరజ్ రెడ్డి, మెడి కవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సెంటర్ హెడ్ బిందు రెడ్డి ఉన్నారు.

19న పెన్షనర్ల సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్ల భవనంలో ఈ నెల 19వ తేదిన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.వి.ఎన్ మూర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడదుల చేశారు.

గ్రామసచివాలయం వద్ద ఎదురుచూపులు..!

సమయపాలన పాటించని సిబ్బంది - ఇబ్బందులుపడుతున్న జనం

ప్రజాశక్తి - లింగసముద్రం : మొగిలిచర్ల సచివాలయంలో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ పనులు కోసం గ్రామస్తులు మంగళవారం సచివాలయం వద్దకు వచ్చారు. 9.30కి సచివాలయం తీయాల్సి ఉండగా తాళాలు తీయలేదు.. సిబ్బంది ఎవ్వరూ రాకపోడంతో బయటనే ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. 10.45లకు సిబ్బందిలో ఒక్కరూ వచ్చి తలుపులు తీశారు. అధికారుల పర్యవేక్ష లేకపోవడంతో సిబ్బంది ఇష్టానూసారంగా విధులకు వస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సకాలంలో విధులకు హజరుకాని వారిపై చర్యలు తీసుకుంటేనే వారి పనితీరులో మార్పు వస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు. విధులకు వచ్చే సిబ్బంది వారికి నచ్చినట్టు వస్తారు.. వారికి నచ్చినట్టు వెళ్తారని పర్యవేక్షించే అధికారులు అలసత్వం పదర్శించడం వల్లనే సచివాలయం సిబ్బంది అధ్వానంగా ఉందంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో సిబ్బంది విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

10.45 గంటలకు కూడా తెరుచుకోని మొగిలిచర్ల గ్రామ సచివాలయం

వైసిపికి అధికారం శాశ్వతం కాదు..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : రాష్ట్రంలో ముఖ్య మంత్రి, వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారం శాశ్వత మని ప్రతిపక్ష నేతలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారం శాశ్వతం కాదని గుర్తుపెట్టుకుని పాలన సాగించాలని టిడిపి నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి పేర్కొన్నారు. నెల్లూరు నగర టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఆంధ్ర ప్రజలు నడిరోడ్డున నిలబడ్డారని నేనున్నానని చంద్రబాబు నాయుడు ప్రజలకు భరోసా కల్పించి సుందరమైన రాజధానితోపాటు అభివద్ధికి బాటలు వేశారన్నారు. డిప్యూటీ సిఎం నారాయ ణస్వామి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. మీ ఇంట్లో మహిళలను కూడా అనుమానిస్తారా ఇలాంటి వ్యాఖ్యలు చేసినందుకు నాలుక తీసేసిన పాపం లేదన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చినప్పుడు నుంచి దళితులపై అనేక దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగినా అడగలేని వారు ఇవాళ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాబోవు ఎన్నికల్లో మహిళలు ఇలాంటి నేతలను రాజకీయాలనుంచి బహిష్కరించడం తథ్యమన్నారు .కార్యక్రమంలో టిడిపి మహిళ నేతలు రేవతి, విజయమ్మ, సుశీలమ్మ, శివలక్ష్మి, శ్రీదేవి, పద్మజ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెలుగు మహిళా నేతలు

'జగనన్న సురక్ష'తో మెరుగైన వైద్యసేవలు

ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి - లింగసముద్రం

జగనన్న సురక్ష ద్వారా ప్రజలందరికి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు కందుకూరు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు.. మంగళవారం మండలంలోనే అన్నేబోయినపల్లి సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వైద్యం అందించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. అనంతరం అన్నేబోయినపల్లి, అంగిరేకులపాడు గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. 328 మందికి వివిధ రకాములైన వ్యాధులకు నలుగురు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. మందులు ఉచితంగా అందజేశారు. తహశీల్దార్ టి.ప్రసాద్, ఎంపిడిఒ శేషుబాబు, వైద్యులు డాక్టర్ వెంకటేష్,డాక్టర్ అనురాధ,డాక్టర్ షాజుద్దీన్ ,డాక్టర్ పుల్లయ్యసిహెచ్‌ఓ శ్రీనివాసులు, వైసిపి నాయకులు ఎందోటి పెద్దమాల్యాద్రి,అల్లం రాజేష్, మాజీ సర్పంచ్ చీమల శ్రీనివాసులు ఉన్నారు.

తోటపల్లిగూడూరు : మండలంలోని మాచర్ల వారిపాలెం సోమవారం గ్రామంలో ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జగ నన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర పజలు, ముఖ్యంగా నిరుపేదలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కందుకూరు :కందుకూరు సచివాలయం – 7 తూర్పు వడ్డి పాలెం పరిధిలో మంగళవారం కందుకూరు అర్బన్ హెల్త్ సెంటర్‌ఫు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడారు. ప్రతి ఇంటికి వైద్య సేవలు అందించే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ కమిషనర్ మనోహర్ డాక్టర్ బ్యూలా గ్రేసి సమర్థవంతంగా నిర్వహించారు. వివిధ రకాల వైద్య నిపుణులు పాల్గొన్నారు. సచివాలయం కన్వీనర్లు గహ సారథులు వాలంటీర్లు ఉన్నారు.

గుడ్లూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మెరుగైన వైద్య సేవల పొందేందుకు వీలు ఉందని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. గుడ్లూరు మండలం రావూరులో వైద్యాధికారి డాక్టర్ మారుతీరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. 341 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 72 మందికి కళ్లద్దాలు, 19 మందికి ఆరోగ్యశ్రీ పథకం కింద ఆపరేషన్లు 12 మందికి కంటి ఆపరేషన్లు చేశారు. డాక్టరు రాహుల్ కష్ణ, డాక్టర్ సాయి ప్రియాంక, డాక్టర్ ప్రసాదు ,డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వైద్య సదుపాయాలు అవసరమైన వారందరికీ ఉచితంగా అందించి ఆరోగ్యవంతులను చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ సచివాలయ హెల్త్ సెక్రటరీలకు సూచించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ఎన్.బి.టి కాలనీ, సంజయ్ గాంధీ నగర్ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు అన్ని సచివాలయాల్లో ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలన్నారు. వైద్య శిబిరాలలో పరీక్షలు వైద్య సేవలు ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. అవసరమైన ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు.

గుడ్లూరు మండలంలో జరిగిన వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

ఒంటరిగా లక్ష మంది ప్రజలను కలుస్తా..

రూరల్ ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు :టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నిర్వహిస్తున్న సంఘీభావ సదస్సులో భాగంగా మంగళవారం రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో ముస్లిం నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెలలో వచ్చే దసరా పండుగ పర్వదినం రోజునుంచి 33 రోజుల పాటు రూరల్ నియోజక వర్గ పరిధిలో లక్షమందిని కలిసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రజలు తమ వంతు సహకారం అందజే యాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు ఒక్కడినే, హంగు ఆర్భాటాలకు దూరంగా నిరాడంబరంగా ఒంటరిగా పర్యటించనున్నట్లు ప్రకటిం చారు. ముస్లిం మైనార్టీలకు అత్యంత ప్రధానమైన బారాషాహీద్ దర్గా అభివద్ధికి, మసీదు నిర్మాణానికి రూ.15 కోట్లు విడుదల చేయించామన్నారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, హయత్ బాబా, మౌలానా అజీజ్, సాబీర్ ఖాన్, షంషుద్దీన్, అసిఫ్ బాషా, నయతుల్లా, నన్నే సాహెబ్, మండల కోఆప్షన్ మెంబర్ మొహిద్దీన్, జెడ్‌పిటిసి కోఆప్షన్ మెంబెర్ అల్లాబక్షు, ఎపి ఎం.ఎస్.ఎం.ఇ. డైరెక్టర్ కరీముల్లా ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ శ్రీధర్‌రెడ్డి

'కాకాణి' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -పొదలకూరు : రాష్ట్ర ప్రజలకు పోలేరమ్మ, గంగమ్మ తల్లుల ఆశీస్సులు ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు పట్టణంలోని పోలేరమ్మ ఆలయంలో మంగళవారం జరిగిన 11వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలేరమ్మ ఆలయంతో పాటు, పక్కనే ఉన్న గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొదలకూరులో గ్రామ దేవతలు ప్రసిద్ధిగాంచారని పేర్కొన్నారు. గ్రామంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆలయ పునర్నిర్మాణ దాత వూకోటి లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ మొలబంటి శేఖర్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, మండల వైసిపి నాయకులు బ్రహ్మయ్య ,మద్దిరెడ్డి రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎం. శేఖర్, వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, వేమయ్య ఉన్నారు.

కందుకూరులో 'బాబుతో నేను'

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణం 9వ వార్డు పరిధిలోని ప్రకాశంకాలనీ, ఇందిరమ్మ నగర్, కాకుమానివారి పాలెంలో 'బాబుతో నేను' కార్యక్రమం మంగళవారం జరిగింది. టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సొమ్ము ఎంత దోచుకున్నా, జగన్ ధనదాహం తీరడంలేదని విమర్శించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, స్థానిక నాయకులు చదలవాడ కొండయ్య, వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ ఏసుపోగు రవి, మద్దాలి రమేష్, చదలవాడ సురేంద్రబాబు, చదలవాడ కిషోర్, పర్సు కోటయ్య , చదలవాడ దావీదు, మాతంగి కొండయ్య, గొడపేరు రోశయ్య, నాయకులు షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, సవిడిబోయిన వెంకటకష్ణ, ముచ్చు వేణు, పులి నాగరాజు, షేక్ సలాం, కోటపూరి శ్రీనివాసులు ఉన్నారు.

ప్రచారం చేస్తున్న ఇంటూరి

గ్రంథాలయాల ప్రాముఖ్యతపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు శాఖ గ్రంథాలయంలో దసరా సెలవుల్లో భాగంగా చదవడం మాకిష్టం కార్యక్రమంలో 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథ పాలకరాలు పి నాగ రజని కమిటీ సభ్యులు గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. శ్రీవిద్య ,చైతన్య విద్యాలయం, సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కథలు చెప్పడం విభాగంలో శ్రీ విద్య విద్యార్థులు జాహ్నవి ,మదన్, నాగ లిఖిత లు విజేతలుగా నిలిచారు. కమిటీ సభ్యులు సుబ్బారావు విజేత అభినందించారు.

ముగిసిన నృత్య శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణానికి చెందిన శ్రీ భారతి సంగీత నృత్య విద్యాలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత నృత్య శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిశాయి. సంస్థ నిర్వాహకులు అపర్ణ, చక్రవర్తి ప్రపంచ కూచిపూడి నాట్య దినోత్సవం వెంపటి చిన్న సత్యం 94వ జయంతిని దసరా సెలవులను పురస్కరించుకొని ఆశక్తిగల బాలికలకు తమ సంస్థ తరపున నృత్యంలో ఉచితంగా శిక్షణ ఇచ్చారు. పట్టణంలోని నేతాజీ క్లబ్‌లో జరిగిన ఈ శిక్షణ తరగతుల్లో సుమారు 80మంది విద్యార్థులం పాల్గొని శిక్షణ పొందారు. గతంలో కొంతమేర నృత్య సాధన చేసిన బాలికలకు ఈ శిక్షణా తరగతులు ఎంతో ఉపయుక్తం కావడంతో నృత్యాలను మెరుగుపరుచుకున్నారు. నెల్లూరు నుంచి ప్రత్యేకంగా నృత్యకారులను ప్రత్యేకంగా తీసుకొచ్చి ఈ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన బాలికలు చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలను పలువురిని ఆకట్టుకున్నాయి. ఎంతో శ్రమకోర్చి శిక్షణ తరగతులు నిర్వహించిన నిర్వాహకులను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎపి జెన్కో డిఇఇ అనంత కృష్ణ, నృత్యకారుడు ఆనంద్, తెలుగు సేవా సమితి ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, మేధా పాఠశాల కరస్పాండెంట్ సుబ్బయ్య, పి.వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

నూరుబాషా ఆశయ సాధన కోసం 29వ తేదీ ఆదివారం గుంటూరులోని ఆంధ్ర ముస్లిం కాలేజీ ఆవరణంలో రాష్ట్ర నూరుబాషా సంఘం ఆధ్వర్యంలో సింహగర్జన సభ సందర్భంగా మంగళవారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సింహ గర్జన సభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి నూరుబాషా ప్రతినిధులు, నూరుబాషా సోదర సోదరీమణులు అందరూ హాజరు అవుతున్నారని తెలిపారు. కావలి నియోజకవర్గ నూరుబాషా సోదర సోదరీమణులు పాల్గొని ఈ సభను జయప్రదం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చట్టసభల్లో నూరుబాషాలకు అన్ని రాజకీయ పార్టీలు ఎం.ఎల్.ఎ, ఎంపి సీట్లు కేటాయించాలన్నారు. మైనారిటీ పదవులలో వర్గీకరణ దామాషా ప్రకారం నూరుబాషాలకు పదవులు కేటాయించాలని కోరారు. చట్ట సభలలో ఏ పార్టీ ఐతే నూరుబాషాలకు అవకాశం ఇస్తుందో, ఆ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్.సలీమ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్‌బాషా, రాష్ట్ర యూత్ నాయకులు మౌలాలి, జిల్లా యూత్ అధ్యక్షులు షేక్.మస్తాన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు షకీరా, షరీఫ్, కావలి నూరుబాషా అధ్యక్షులు షేక్.ఖలీల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చాన్‌బాషా, షాన్‌వాజ్, జిలానీ, మస్తాన్, అల్లిసాహెబ్, రఫీ, మహుబూబ్ బాషా, కాలేమస్తాన్, అజారుద్దీన్, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఎంట్రన్స్ దారిని ప్రారంభించండి

- కల్వర్టు పూర్తయినా ప్రారంభించని ఆర్‌టిసి అధికారులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ఆర్‌టిసి బస్టాండ్‌లోకి ప్రవేశించేందుకు ఒక మార్గం, వెలుపలకు వచ్చేందుకు మరొక మార్గం ఏర్పాటు తోటి బస్టాండ్ ఏర్పాటు చేసి ఉన్నారు. బస్టాండ్ లోపల నుంచి వెళ్లేందుకు ఉన్న మార్గంలో కాలువపై ఉన్న కల్వర్టు దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందికరంగా మారిన పరిస్థితుల దృష్ట్యా ఆ కాలువపై కల్వర్టు నిర్మాణానికి యాజమాన్యం పూనుకొని కాంట్రాక్టర్ ద్వారా కల్వర్టు నిర్మాణం కూడా పూర్తి చేశారు. ఏమైందో ఏమో కారణం తెలియదు కానీ ఒక నెల క్రితమే సదరు కల్వర్టు నిర్మాణం పూర్తయినప్పటికీ బస్టాండ్ లోపల నుంచి వెలుపలకు వచ్చే బస్సులు ఈ మార్గం ద్వారా వచ్చేందుకు నిర్మాణం పూర్తి అయినప్పటికీ బస్సులను వదలడం లేదు. అటు ప్రయాణికులకు ఇటు బస్సులు నడిపే డ్రైవర్లకు ఇబ్బందిగా మారిన ఈ గేటును త్వరగా వదలాలని కోరుతున్నారు. రానున్న విజయదశమి సందర్భంగా నైనా గౌరవ డిపో మేనేజర్ మాయి ఆత్మకూరు పట్టణ ప్రజల అభ్యర్థనను పరిశీలించాలి.

పూర్తయిన కల్వర్టు



నిలిచిన ఆధునికీకరణ పనులు

ప్రజాశక్తి-ఉదయగిరి

పట్టణంలోని ఆనకట్ట అధునీకరణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో పలువురు పెదవి విరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ కొలను అభివృద్ధి పథకంలో భాగంగా సుమారు రూ.9కోట్లకు పైగా నిధులతో నిర్మాణం చేపట్టి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కొలను ప్రాంతాన్ని పరిశీలించి నవంబర్ కల్లా పూర్తి చేయాలన్నారు. అయితే సకాలంలో బిల్లులు అందక అర్ధాంతరంగా పనులు ఆగిపోయాయని తెలిసింది. నిధులు మంజూరు చేసిన అధికారులు పనులు చేస్తున్నప్పటికీ బిల్లు మాత్రం ఎందుకు ఇవ్వరంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి పనులు జరిగే కొద్దీ ఆ బిల్లులను సకాలంలో మంజూరు చేసి ఆనకట్ట నిర్మాణ పనులు ఆగకుండా త్వరితగతిన పూర్తిచేయాలని కోరుతున్నారు.

22న బాడీ బిల్డర్స్ సెలెక్షన్స్

ప్రజాశక్తి-కావలి

"ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్" తరుపున 29న జరిగే పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీలలో పాల్గొనేందుకు నెల్లూరు జిల్లా నుండి సదరు పోటీలలో పాల్గొనేందుకు కావలిలో క్రీడాకారులను ఎంపిక చేస్తామని అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి బి.జనార్ధన్ ప్రకటనలో తెలిపారు. అందుకోసం 22న స్థానిక రవినర్సింగ్ హోమ్‌లో నిర్వహించే ఎంపిక కార్యక్రమంలో పాల్గొని ఎంపిక కావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ ఎంపికలలో పాల్గొనే వారు స్థానిక జిల్లా అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్. ముజిబ్ రహేమాన్ సెల్ : 9848583947ను సంప్రదించాలని, పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా బాడీ బిల్డింగ్ క్రీడాకారులకు తెలియజేశారు.

అమృతోత్సవ పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎబివిపి స్థాపించిన 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అమృత వేడుకలు విజయవాడలో నిర్వహిస్తుండగా ఆ కార్యక్రమ వాల్‌పోస్టర్లను మంగళవారం కాశీనాయన ఆశ్రమంలో ఆవిష్కరించారు. 28వ తేదీ ఆత్మకూరు నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నలిశెట్టి రాజశేఖర్, వాసపల్లి సుధాకర్ రెడ్డి, కొల్లి మాధవ నాయుడు, డి.సురేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కరెంటు ఛార్జీల పెంపుపై దశలవారీ పోరాటం

ప్రజాశక్తి-కావలి రూరల్

కరెంటు ఛార్జీల పెంపును నిరసిస్తూ దశలవారీ పోరాటాలు నిర్వహిస్తున్నట్లు వామపక్షాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పెంచిన కరెంటు ఛార్జీలపై వామ పక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, పసుపులేటి తిరుపాలు, సిపిఐ నాయకులు కొప్పర్తి నాగరాజు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కరవది భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికీ సుమారు 7సార్లు కరెంటు ఛార్జీలను పెంచిందని రూ.100 కట్టే కరెంటు బిల్లు రూ.300 చేరిందన్నారు. ఈ ప్రకారం ప్రజలపై వేల రూపాయలు కరెంటు ఛార్జీల భారం మోపిందని విమర్శించారు. ముఖ్యమంత్రి తాను అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు తగ్గిస్తానని ఎన్నికల వాగ్దానం చేశారని తెలిపారు. ఇప్పుడు మాట తప్పి కరెంటు ఛార్జీలను పెంచడం చాలా దుర్మార్గమన్నారు. పెరిగిన కరెంటు బిల్లులను పేదలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు ఇప్పటికే పలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు గోరంత ఇచ్చి కొండంత లాగేసుకొని ఖజానా నింపుకుంటుందని దుయ్యబట్టారు. ఇది రాజన్న పాలనేనా అని తీవ్రంగా విమర్శించారు. ఇప్పుడు మళ్లీ స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలు రైతుల దగ్గర కరెంటు ఛార్జీలను పెంచి ప్రజల నుండి దోపిడీ చేయాలని చూస్తుందని ఎద్దేవా చేశారు. అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేటర్లకు లాభాలు చేకూర్చి, ప్రజలపై భారాలు మోపే ప్రయత్నాన్ని ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నా రని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ జపం చేస్తూ కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన సంస్కరణలను అమలు చేస్తున్నారని తెలిపారు. దానివల్ల ప్రజలపై భారాలు పడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన నవరత్నాల పాలన నీరుగారి పోయే విధంగా ఉందని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రజలపై భారాలు మోపే ఆలోచనను స్వస్తి పలకాలని వెంటనే పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కరెంటు ఛార్జీలు తగ్గించే వరకు వామపక్ష పార్టీలు పోరాటాన్ని కొనసాగిస్తామని, పోరాటాల ద్వారానే ఈ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కె.నరసింహం రావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

కేన్సర్ నివారణపై సదస్సు

ప్రజాశక్తి-కావలి

కేన్సర్ నివారణ నిర్మూలన మన చేతులలో ఉందని నెల్లూరు రెడ్‌క్రాస్ కేన్సర్ హాస్పిటల్ డైరెక్టర్, గైనకాలజిస్టు డాక్టర్ టి.లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 424వ కేన్సర్ నివారణపై అవగాహన సదస్సులో డాక్టర్ టి.లక్ష్మి మాట్లాడారు. నేటి కాల్యుష ప్రపంచంలో మనం తినే ఆహారం నుండి తాగే నీరు, పిల్చేగాలి ఇవి మన శరీరంలో మార్పు తిసుకొచ్చి శరీరంలోని డిఎన్ఎ వ్యవస్థపై పనిచేసి కణాల ఉత్పతి పెరిగి కేన్సర్ కారకం అవుతుందన్నారు. కనుక అందరూ ఆలవాట్లు మార్చుకొని జంక్‌ఫుడ్, ఆయిల్ ఫుడ్స్, ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మాని, మంచి ఆలవాట్లను అలవార్చుకుంటే కేన్సర్‌ను నిరోధించవచ్చని తెలియజేశారు. దృశ్య రూపకంగా విద్యార్థులకు వివరిస్తూ యువతలో మార్పు వస్తే ఇంటిలోని పెద్దవారిలో మార్పు వస్తుందని విపులీకరించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంటు దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడుతూ నేటి యువత కేన్సర్ నివారణపై అవగాహన కలిగి నేటి విద్యార్థులే రేపటి కేన్సర్ నిర్మూలన కర్తలుగా మారాలని విద్యార్థులను ఉదేశించి మాట్లాడారు. నెల్లూరు రెడ్‌క్రాస్ కేన్సర్ హాస్పిటల్ నుండి విచ్చేసి అవగాహనా సదస్సు నిర్వహించిన డాక్టర్లు టి.లక్ష్మికి, కన్యాకుమారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి వి రావు, కళాశాల పరిపాలనాధికారి జి.రమేశ్ బాబు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మి


పరామర్శిస్తున్న మెట్టుకూరు చిరంజీవిరెడ్డి

కార్యకర్తలకు 'మెట్టుకూరు' పరామర్శ

ప్రజాశక్తి-కొండాపురం

సాయిపేట వైసిపి నాయకుడు వున్నం రోశయ్య, వున్నం నవీన్, కుంకు మాధవరావులను మంగళవారం రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ బోర్డు చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి పరామర్శించారు. వీరికి ఇటీవల కాలంలో అనారోగ్యం బాగా లేక సర్జరీలు చేసి ఉన్నారనే విషయం తెలుసుకున్న చిరంజీవి రెడ్డి వారి ఇంటికి వచ్చి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు కోనేటి అంకబాబు, సామినేని రాజేంద్రప్రసాద్, ఉన్నం నరసింహులు, సోమినేని రామ్మూర్తి, ఎస్.కె.మహబూబ్ బాషా, పుల్లయ్య, మల్లికార్జున, కనకయ్య, మచ్చ శ్రీనివాసులు, మచ్చ మహేంద్ర, ఉన్నం వెంకటేశ్వర్లు, వింజమూరు మణి, మాల్యాద్రి పాల్గొన్నారు.

'కిమ్స్' ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

చేజర్ల మండలంలోని మాముడూరు గ్రామంలో మంగళవారం కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు నిర్వహించారు. డాక్టర్ టీవీ సాయి జ్యోతిర్మయి, డాక్టర్ రవికిరణ్ ఆధ్వర్యంలో మాముడూరులోని గ్రామ ప్రజలకు ప్రతినెలా గ్రామంలో ఉచిత వైద్య సేవలు బీపీ, సుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. 128 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

వలంటీరులే కీలకం : మేకపాటి

ప్రజాశక్తి-ఉదయగిరి

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందడం, వారి కలలు సహకారం చేసేందుకు వలంటీర్లే కీలకమని సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొండాయపాలెం పంచాయతీ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు వెంకట్రావుపల్లి, గానుగుపెంటపల్లి, దుర్గంపల్లి గ్రామాల్లో వైసిపి మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా గడపగడప జరుగుతూ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవాని ప్రజలను ఆరా తీశారు. దుర్గంపల్లి ప్రజలు తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల లివర్ వ్యాధితో మృతి చెందిన బకీరు వెంకటాద్రి కుటుంబానికి రూ.25 వేల నగదును ఆ కుటుంబానికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి ప్రతి గడపలో ఆదరాభిమానాలు వెల్లువెత్తుతున్నాయని ప్రతి ఒక్కరూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలని ఆశీర్వదిస్తున్నారన్నారు. 2024లో రెండవసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అలాగే వలంటీర్లతో సమీక్షించి రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించే బాధ్యత వలంటీర్లపై ఉందన్నారు. అది అమలు చేసే విధానంలో సచివాలయ సిబ్బంది కీలకపాత్ర పోషించాలన్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అందించాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ జగన్ ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందాలని అందని వారు ఉండకూడదని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగూర్ బీ, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, నాయకులు అశోక్ కుమార్ ఇత్తడి రమణయ్య, గురవయ్య, ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు నల్లిపోగు ప్రసాద్, కిషోర్, మనీష్, కాకర్ల అబ్దుల్లా, సచివాలయ కన్వీనర్ భాషా, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోను అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

వాహనాలు వేలం

ప్రజాశక్తి-సంగం

స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ కేసుల్లో పట్టుబడిన మూడు బైక్‌లకు మంగళవారం అధికారులు వేలం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఈ వేలంలో పాల్గొని బైక్‌లను దక్కించుకున్నారు. ఎస్ఇబి సిఐ సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో నెల్లూరు అధికారి రవికుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వేలం వేసిన మూడు వాహనాలకు రూ.48,720 వచ్చిందని తెలిపారు. వేలంలో ప్రభుత్వం నిర్ణయించిన దాని కంటే 52శాతం అధికంగా ఆదాయం వచ్చిందని తెలిపారు. మత్తు పదార్థాలు నివారించేందుకు ప్రభుత్వం 14500 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు. అక్రమ మద్యంతో పాటు ఇతర నిషేధిత మత్తు పదార్థాల వినియోగం, రవాణా జరిగితే ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సంగం, చేజర్ల ఎస్ఐలు నాగార్జున రెడ్డి, మరిది నాయుడు, ఎస్ఇబి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ బాక్స్ వితరణ

ప్రజాశక్తి-కావలి

వెంగళరావు నగర్లోని సంయుక్త సేవా సంస్థకు పట్టణంలోని "బి వి రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్" ద్వారా "బి వి రత్నమ్మ జ్ఞాపకార్థంగా వారి భర్త విశ్రాంత లెక్చరర్ ఎమ్.వి.ఎన్. ప్రసాద్ రావు సంయుక్త సేవా సంస్థకు మైక్ స్పీకర్ బాక్స్‌ను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రకు అందజేశారు. కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్, సంస్థ సభ్యులు ఎమ్.అజిత్ బాబు, దాత ఎమ్‌విఎన్ ప్రసాదరావు, వి.నరసింహయ్య, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్.ఖాదర్‌భాషా, అజిత్‌బాబు మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా గత 8 సంవత్సరాలుగా అనేక రకాలైన సేవలను కొనసాగిస్తూ ఉండడం గొప్ప విషయమని తెలిపారు. కార్యక్రమాలు జరిగే సమయంలో మైక్ స్పీకర్ బాక్స్ లేక ఇబ్బంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయం తెలియజేసిన వెంటనే స్పందించి దాత ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు నేడు సంస్థకు మైక్ స్పీకర్ బాక్స్ అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. దాత ఎమ్.వి.ఎన్.ప్రసాదరావు మాట్లాడుతూ తన సతీమణి బి.వి.రత్నమ్మ పేరుపై అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

చోరీకి గురైన సోలార్ సిస్టమ్

సోలార్ ప్యానెల్ చోరీ

ప్రజాశక్తి-అల్లూరు

గద్దగుంట పంచాయతీలో తాగునీటి పథకానికి ఉపయోగించే సోలార్ ప్యానెళ్లు చోరీకి గురైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. మండలంలోని గద్దగుంట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు భాగంలో ఏర్పాటు చేసిన సోలార్ సిస్టం ద్వారా ఎస్‌సి కాలనీకి నీటిని ఉపయోగించేవారు. కానీ గత కొన్ని రోజుల క్రితం అంతుపట్టని రీతిలో విలువైన సోలార్ ప్యానల్ మాయం కావడం విస్మయానికి గురిచేసింది. పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న ఈ స్కీంలో భాగాలు ఒక్కొక్కటిగా మాయం అవడంపై ఇంటి దొంగల పనే అని స్థానికులు చర్చించుకుంటున్నారు. చోరీకి గురైన వస్తువులపై సదరు పంచాయతీ కార్యదర్శి కిమ్మనకుండా మౌనంగా ఉండడమేమిటని ప్రజలు గుసగుసలాడు కొంటున్నారు. విలువైన ప్రజాధనం ఇలా చోరీకి గురైన సదరు పంచాయతీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ మేరకు ఘటనపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా సోలార్ ప్యానళ్లు చోరీకి గురయ్యాయా అని, తనకు తెలియదన్నారు. ఈ స్కీం ఎక్కడ ఉందో కనుక్కొని చెబుతాననడం గమనార్హం.

శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి మర్రిపాడు

మండలం లోని చుంచులూరులో శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారి దేవస్థానం లో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతు న్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళ వారం అన్నపూర్ణాదేవి అలంకారం లో ఇంద్రాక్షి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకుని భక్తులు భక్తి పారవశ్యంతో ఆనంద పరవశులయ్యారు. దసరా వరకు అమ్మవారు రోజుకొక రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నారని నిర్వాహకులు తెలిపారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా పలు అమ్మవారి ఆలయాలలో వివిధ రూపాలలో అమ్మవారి భక్తులకు దర్శన మిచ్చారు. అన్నపూర్ణ సమేతా విశ్వేశ్వర ఆలయంలో అర్చకులు మేళ్లచెరువు శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో అన్నపూర్ణాదేవికి గౌరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళల సామూహికంగా కుంకుమార్చనలు చేయించారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు – రూపంలో దర్శనమిచ్చారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే స్వామి ఆలయంలో అన్నపూర్ణ అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. ఆలయంలో భవానీ మాతగా పంటవీధి రామాలయంలో పార్వతీదేవి అమ్మవారు ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-అనంతసాగరం

అనంతసాగరం సచివాలయం –2లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపిపి సంపూర్ణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్షణ కవచం లాంటిదన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణ కుమారి ఆకస్మికంగా సందర్శించారు. నడవలేని వారికి, అత్యవసర కేసులో ఉంటే వీల్‌చైర్, ఫ్యాన్ సౌకర్యం, డాక్టర్ల వద్ద టేబుల్ సదుపాయాలు లేకపోవడంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఊపిరితిత్తులు, గుండె, మహిళలకు ప్రత్యేక స్పెషలిస్టు మహిళా డాక్టర్లు, కంటి పరీక్షలు, బిపి, సుగర్ పలు రకాలు వైద్యపరీక్షలు నిర్వహించామన్నారు. వైద్య పరీక్షలు అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని సచివాలయాల్లో ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఆరోగ్య సురక్ష పథకంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ అంకిరెడ్డి, గ్రామ సర్పంచ్ కమతం శోభ, మండల వైద్యాధికారిణి డాక్టర్ వరలక్ష్మి, వైద్య, ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : ముఖ్య మంత్రి మంచి ఆలోచనలతో ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు తెలుసునని అన్ని పార్టీలు వారు జగన్ వైపే ఉన్నారని ఆరోగ్యపరి రక్షణకు పెద్ద పీట వేసింది జగన్ మాత్రమే నని మాజీ మంత్రి కోవూరు ఎమ్మెల్యే నల్లప రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు, కోవూరు నియోజకవర్గంలోని ఇనమడుగు పంచాయతీలోని జమ్మి పాలెంగ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం లో భాగంగా మాట్లాడారు. పేదరిక నిర్మూలన కోసం 2లక్షల 25వేల కోట్ల రూపాయలు సంక్షేమ ము కోసం కేటాయించిన ప్రభుత్వం వైసీపీయేనని అన్నారు. అదే విధంగా పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అభివద్ధి సంక్షేమము ఇచ్చిన ఘనత జగన్ దేనని అన్నారు. ఆరోగ్యం సంరక్షణ కోసం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచిత వైద్యాన్ని పేదల ముంగిటకే డాక్టర్స్ వచ్చి వైద్యం చేయడం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్ బాబురెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధా కృష్ణారెడ్డి, రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్‌పిటిసి శ్రీలత, కన్వీనర్ సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ శివుని నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని పెరమన గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఒ ఖాదర్ వలీ పరిశీలించారు. ఈ సందర్భంగా సురక్ష వైద్య శిబిరంలో వైద్య బృందం ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను, వైద్యులు రోగులకు నిర్వహించే వైద్య పరీక్షలను తహశీల్దార్ నాగరాజుతో కలిసి పరిశీలించారు. అలాగే హెల్ప్ డెస్క్‌లను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలు గూర్చి వారు వైద్య సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. వైద్య శిబిరంలో రోగుల సమస్యలకు అనుగుణంగా ప్రత్యేక వైద్యులతో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వ్యాధి తీవ్రతను బట్టి రోగులకు జిల్లా వైద్య కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ రమణమ్మ, ఉప సర్పంచ్ మల్లికార్జున, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, ఇఒపిఆర్‌డి రమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ఏర్పాటు చేశారని, ప్రజలందరూ ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని చేజర్ల ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మడపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి జగనన్న ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఆరోగ్య సేవలను పరిశీలించి, అక్కడ అందించే పలు రకాల మందులు, టెస్ట్‌ల గురించి వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకార స్టాల్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దాల వెంకటమ్మ, ఉపసర్పంచ్ పూనూరు మాలకొండారెడ్డి, ఎంపిటిసి భారతి, జెసిఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి, అడ్రా వెంకట రెడ్డి, ఇనకళ్ల భాస్కర్ రెడ్డి, అధికారులు, డాక్టర్లు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అన్నవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-జలదంకి : అన్నవరం సచివాలయ ఆవరణంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ గుమ్మిడి మార్తమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలవల్లి పాల్గొన్నారు. వైద్య సేవలు అందుతున్న తీరును పరిశీలించారు. డాక్టర్లతో మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహార స్టాల్ పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామెర్ల దేవదాసు, గుమ్మిడి రమేష్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : గ్రామీణ ప్రాంతాలలోని పేదలందరికీ సకాలంలో వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎంపిటిసి బొల్లా ఆదిలక్ష్మమ్మ, వైసిపి యువ నాయకులు బొల్లా మురళి అన్నారు. మండలంలోని పెద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంపిడిఒ చేవూరి శ్రీదేవి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విద్య, వైద్యంకు పెద్దపేట వేశారన్నారు. రోగులు అందరికీ విద్యా సేవలందించేందుకు ప్రతి పిహెచ్‌సిని 24 గంటలు హాస్పిటల్‌గా మార్చటంతో పాటు తగినంత మంది వైద్య సిబ్బందిని నియమించి రోగులందరికీ వైద్య సేవలు అందిస్తున్న గణత జగన్‌కే సాధ్యమన్నారు. అంతటితో ఆగక ఇళ్లకే పరిమితమైన టువంటి వృద్ధులు ఏ ఆధారం లేనటువంటి మహిళలు, రోగులు, వారికి కూడా ఇంటి వద్దకే వైద్య సేవలు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో జగన్న సురక్ష కార్యక్రమం పేరుతో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్యులతో అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందించి అవసరైమన వారికి చస్త్ర చికిత్స సైతం చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసిన ఘనత ముఖ్యమంత్రికే సాధ్యమన్నారు. అనంతరం వైద్య శిబిరంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని, టోకెన్ తీసుకొని అన్ని పరీక్షలు చేయించుకొంటూ మందుల కిట్టును రోగులకు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ అలీ అహ్మద్, సొసైటి చైర్మెన్ గుంటుపల్లి రామాంజనేయులు, సచివాలయ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ పెద్దమౌలాలి, ఎర్ర ఓబయ్య జక్కం శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.